





# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 220

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 11 జనవరి 2026


## జగన్‌కు నాగరికత గురించి తెలిస్తే ఇలాంటి ప్రచారం చేయరు: సీఎం చంద్రబాబు

- మీడియాతో సీఎం చంద్రబాబు చిట్ చాట్
- జగన్‌కు నాగరికత గురించి తెలిస్తే నదులపై దుష్ప్రచారం చేయరని వ్యాఖ్యలు
- రెండు తెలుగు రాష్ట్రాలు నీటి కోసం గొడవ పడొద్దన్న చంద్రబాబు
- పట్టిసీమతోనే రాయలసీమలో ఉద్యాన రంగం అభివృద్ధి చెందిందని వెల్లడి
- గత ప్రభుత్వం రూ.900 కోట్ల బిల్లులు చేసుకుందని ఆరోపణ
- రాజధానిపై వైసీపీ ఇంకా విషం చిమ్ముతోందని విమర్శ



**అమరావతి,కలంకౌంటర్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు నాగరికత గురించి తెలిస్తే నదుల గురించి ఇలా దుష్ప్రచారం చేయరని, అసలు సింధు నాగరికత ఎలా ఏర్పడిందో తెలుసుకుంటే మంచిదని ముఖ్యమంత్రి చంద్రబాబు హితవు పలికారు. ప్రపంచ ప్రఖ్యాత నగరాలైన దేశ రాజధాని ఢిల్లీ, లండన్ వంటివన్నీ నదీ తీరాల వెంబడే అభివృద్ధి చెందాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. నదీ గర్భం (river bed), నదీ పరివాహక ప్రాంతం (river basin)కు కనీస తేడా తెలియకుండా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తమకు బుద్ధి చెప్పినా రాజధాని విషయంలో ఇప్పటికీ విషం చిమ్మడం మానలేదని విమర్శించారు. శనివారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో చిట్ చాట్ లో మాట్లాడిన చంద్రబాబు, పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. నీటి విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య గొడవలు పడితే అంతిమంగా నష్టపోయేది తెలుగు ప్రజలేనని చంద్రబాబు స్పష్టం చేశారు. "రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుంది? తెలంగాణతో కలిసి సహకరించుకుని మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయి" అని సూచించారు. నీటిని సమర్థవంతంగా వాడుకోవడం వల్లే రాయలసీమ స్వరూపం మారిందని, పట్టిసీమ ప్రాజెక్టు ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే రాయలసీమలో ఉద్యాన విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని, ప్రస్తుతం దేశంలోనే ఉద్యాన (హార్టికల్చర్) రంగంలో ఏపీ మొదటి స్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కేవలం స్వార్థ రాజకీయాల కోసం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయకుండా ఆపేసిందని చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. 2020లో కేవలం మట్టి పనులు చేసి రూ.900 కోట్ల బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో నీటి విషయంలో రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని, ఎవరితోనూ రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత అనేదే లేకుండా చూసేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ నూతన బ్రిడ్జిని సందర్శించిన పవన్ కళ్యాణ్

- వంతెన నిర్మాణం పనుల నాణ్యత పరిశీలన
- ఉప ముఖ్యమంత్రికి థ్యాంక్స్ చెబుతూ ప్లకార్డులు ప్రదర్శించిన కాలనీ వాసులు









**పిఠాపురం,కలంకౌంటర్ :** పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స0దర్శించారు. సుద్దగడ్డ కాలువపై నిర్మించిన వంతెన పనుల నాణ్యతను పరిశీలించారు. బ్రిడ్జి మొత్తం తిరిగి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సుద్ధగడ్డ కాలువపై పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రూ. 3.05 కోట్ల అంచనా వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ఈ వంతెన నిర్మించింది. 2024 సెప్టెంబర్ లో పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటనలో భాగంగా హౌసింగ్ కాలనీ సందర్శనకు వచ్చిన సందర్భంలో వరద ముంపులో ఉంది. పడవపై వెళ్లి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువకు వరద వచ్చిన ప్రతిసారి ముంపునకు గురవుతోందని, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని హౌసింగ్ కాలనీ వాసులు పవన్ కళ్యాణ్ కి చెప్పారు. వరదలు వచ్చిన ప్రతిసారి జనజీవనం స్తంభించిపోతుందని వాపోయారు. ఆ సందర్భంలో కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందించి హామీ నెరవేర్చారు. శుక్రవారం సంక్రాంతి మహోత్సవ వేదికపై లాంఛనంగా బ్రిడ్జిని ప్రారంభించి శనివారం పరిశీలనకు వచ్చారు. ఈ సందర్భంగా ముంపు కష్టాలు తొలగించిన ఉపముఖ్యమంత్రి కి కాలనీ వాసులు, స్కూలు పిల్లలు థ్యంక్యూ డిప్యూటీ సీఎం సర్ అంటూ ప్లకార్డులతో స్వాగతం పలికారు.

## నారా భువనేశ్వరికి మరో విశిష్ట పురస్కారం...

### గర్విస్తున్నానంటూ సీఎం చంద్రబాబు స్పందన


- నారా భువనేశ్వరికి 'అవుట్‌స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ల అవార్డు
- మహిళా సాధికారతకు చేస్తున్న సేవలకు ప్రశంసలు
- భువనేశ్వరి కృషి స్ఫూర్తిదాయకమన్న సీఎం చంద్రబాబు
- ఈ గౌరవం పాడి రైతులకే చెందుతుందన్న భువనేశ్వరి



**అమరావతి,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు తన అర్ధాంగి, హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా భువనేశ్వరిపై ప్రశంసలు కురిపించారు. ఆమెకు మరో ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాడి రైతుల అభ్యున్నతి, మహిళా సాధికారత కోసం భువనేశ్వరి చేస్తున్న కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ పురస్కారం ఆమెకు, ఆమె బృందానికి దక్కాల్సిన సరైన గుర్తింపు అని పేర్కొన్నారు. ఈ గౌరవం వెనుక ఆంధ్రప్రదేశ్‌లోని వేలాది మంది పాడి రైతుల కృషి ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. ఇండియన్ డెయిరీ అసోసియేషన్ (సౌత్ జోన్) నారా భువనేశ్వరికి 'అవుట్‌స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ల అవార్డును ప్రకటించింది. డెయిరీ రంగంలో ఆమె అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ అవార్డు అందుకోవడంపై భువనేశ్వరి స్పందించారు. తనకు ఈ గౌరవాన్ని అందించిన ఇండియన్ డెయిరీ అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని వేలాది మంది పాడి రైతులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. భారత డెయిరీ రంగం అభివృద్ధి, శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తానని ఆమె మరోసారి స్పష్టం చేశారు.







# మాటిచ్చాం.. నిలబెట్టుకుంటున్నాం

● పెండింగ్ రోడ్లకు శాశ్వత పరిష్కారం ● 5 కోట్ల 15 లక్షల రూపాయలతో పూర్తి చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి సవిత





**రొద్దం,కలంకౌంటర్ :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత , జౌళి శాఖ మంత్రి సవిత స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న వేగవంతమైన అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు తమ పార్టీ ఉనికి కోసమే చౌకబారు విమర్శలు చేస్తున్నారని మంత్రి సవిత మండిపడ్డారు.శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం కల్లుకుంట క్రాస్ నుంచి పెద్దగువ్వల పల్లి గ్రామం వరకు లిరూ.75 లక్షల నిధులతో నిర్మించిన బీటీ రోడ్డు, అలాగే నల్లూరు గ్రామం నుంచి కల్లుకుంట గ్రామానికి వెళ్లే మార్గంలో పెన్నా నదిపై లిలిరూ.4 కోట్ల 40 లక్షల వ్యయంతో నిర్మించిన కాజ్‌వేనులి మంత్రి సవిత ప్రారంభించారు. మొత్తం లిరూ.5 కోట్ల 15 లక్షలతో పూర్తి చేసిన అభివృద్ధి పనులనులి ప్రజలకు అంకితం చేశారు.దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కాజ్‌వే ప్రారంభంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి సవితకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో ఈ గ్రామానికి ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే భూమి పూజ చేసి, కేవలం 10 నెలల వ్యవధిలోనే



పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. వర్షాకాలంలో నల్లూరు గ్రామస్తులు కల్లుంటకు వెళ్లాలంటే ఎదుర్కొన్న ఇబ్బందులను తాను స్వయంగా చూశానని, ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం ఇవ్వాలనే సంకల్పంతో వెంటనే అధికారులతో సమన్వయం చేసి పనులు చేపట్టినట్లు మంత్రి వివరించారు.ఇప్పటికే మండల వ్యాప్తంగా 73 పనులు గా, 6 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు పనులు పూర్తి చేశాము రొద్దం నుంచి కందుకూర్లపల్లి వరకు 1 కోటి 25 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మించాము. కందుకూర్లపల్లి నుంచి చిన్నకోడిపల్లి వరకు 1 కోటి 50 లక్షలు నిధులతో రోడ్డు నిర్మించామని , 50 లక్షల రూపాయలతో భవనం నిర్మించామని, పెదమంతురు పి హెచ్ సి కి ఒక కోటి 94 లక్షల రూపయలతో పనులు జరుగుతున్నాయని, కేజీవీబీ బిల్డింగ్‌కు 23 లక్షలు, పార్క్ అభివృద్ధి కోసం 7 కోట్లు, మూడు నున్నర కోట్లతో దొడగట్ట సబ్‌స్టేషన్ కూడా పూర్తి చేశాము. దందేపల్లి నుంచి నల్లూరుకు 1 కోటి 20 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేశామన్నారు. మండల వ్యాప్తంగా గోకులం షెడ్లు, పశువులకు నీటితో పాటు మరెన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసామన్నారు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో దశాబ్దాలుగా నిలిచిపోయిన రోడ్లను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని తెలిపారు

# కేంద్ర క్రీడాశాఖ మంత్రి తో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భేటీ..

● రాష్ట్రానికి రూ.75.00 కోట్ల క్రీడా నిధులను మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి మండిపల్లి ● గుంటూరు, కాకినాడలో జాతీయ ఉత్తమ క్రీడాకేంద్రాల మంజూరుకు వినతి. ● ఖేలో ఇండియా ద్వారా రూ.675 కోట్ల క్రీడా మౌలిక సదుపాయాల కల్పించాలని ప్రతిపాదనలు





**న్యూఢిల్లీ,కలంకౌంటర్ :** కేంద్ర--రాష్ట్ర సమన్వయంతో క్రీడల అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. నేడు న్యూఢిల్లీలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవియా ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.75.00 కోట్ల క్రీడా నిధులను మంజూరు చేసినందుకు కేంద్ర మంత్రికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులు రాష్ట్రంలోని క్రీడా వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

**రాయచోటి పట్టణంలో ఫుట్‌బాల్ మైదానం ఏర్పాటు చేయండి..** ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పూర్తిస్థాయి, అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన ఫుట్‌బాల్ మైదానం లేకపోవడంపై కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో ఫుట్‌బాల్ మైదానం, ఫ్లడ్ లైట్స్, గ్యాలరీతో కూడిన అత్యాధునిక ఫుట్‌బాల్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి కేంద్ర సహకారం అందించాలని మంత్రి కోరారు. ఈ ఫుట్‌బాల్ మైదానం నిర్మాణం ద్వారా రాయచోటిలో జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల నిర్వహణకు అవకాశం కలుగుతుందని, ఇందుకోసం 24.90 ఎకరాల విస్తీర్ణంలో తగిన భూమి ఇప్పటికే అందుబాటులో ఉందని మంత్రి తెలిపారు. ఈ మౌలిక సదుపాయాలు రాష్ట్రంలో ఫుట్‌బాల్ క్రీడకు వ్యూహాత్మకమైన అభివృద్ధికి, యువ క్రీడాకారుల ప్రతిభ వెలికితీయడానికి దోహదపడతుందని స్పష్టం చేశారు.

**ప్రతి జిల్లాకు అదనంగా జిల్లా స్థాయి ఖేలో ఇండియా కేంద్రం మంజూరు చేయాలని వినతి..** ఈ సందర్భంగా రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి, క్రీడా మౌలిక సదుపాయాల విస్తరణకు సంబంధించి పలు కీలక అంశాలను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అథ్లెటిక్స్, ఆర్చరీ, వెయిట్‌లిఫ్టింగ్ విభాగాలకు జాతీయ ఉత్తమత్వ కేంద్రం మంజూరు చేయాలని. కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ పరిధిలో హాకీ, షూటింగ్ విభాగాలకు జాతీయ ఉత్తమ కేంద్రం ఏర్పాటు చేయాలని. ఖేలో ఇండియా పథకం కింద ఇప్పటికే రాష్ట్రంలో విజయవంతంగా పనిచేస్తున్న 26 కేంద్రాలతో పాటు, ప్రతి జిల్లాకు ఒక అదనపు జిల్లా స్థాయి ఖేలో ఇండియా కేంద్రం (ఖాఖ×జ) మంజూరు చేయాలని. ఖేలో ఇండియా మార్గదర్శకాలకు అనుగుణంగా, రూ. 675.36 కోట్ల అంచనా వ్యయంతో 56 క్రీడా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు మంజూరు చేయాలని కోరారు. అన్నమయ్య జిల్లా, రాయచోటి మండలం నక్కవండ్లపల్లి, దిగువ అబ్బవరం గ్రామంలో రూ. 42.62 కోట్లతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని రాష్ట్ర విభజన అనంతరం క్రీడా మౌలిక సదుపాయాల కొరత ఉన్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమగ్ర క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర సహకారం అందించాలని కోరారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో యువత సంఖ్య అధికంగా ఉండటంతో క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం, క్రీడా ప్రతిభ, జాతీయ స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయంగా పనిచేస్తూ క్రీడల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మంత్రి మండిపల్లి అభ్యర్థనలపై కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవియా గారు ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని, క్రీడల అభివృద్ధికి కేంద్రం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ సహాయ మంత్రి శాఖ రక్షా నిఖిల్ ఖడ్సే, ఎంపీ హరీష్ బాలయోగి ఉన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు ప్రారంభించిన మంత్రి కొలుసు పార్థసారథి

● సంక్రాంతి మెగా బహుమతులు,ప్రథమ , ద్వితీయ . తృతీయ బహుమతులు అందజేసిన మంత్రివర్యులు ● పాడి పంటల అభివృద్దే దేశాభివృద్ధి



**నూజివీడు/ఏలూరు,కలంకౌంటర్ :** నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో నియోజకవర్గ స్థాయిలో జరిగే సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి.తొలుత రిబ్బన్ కట్ చేసి వివిధ పోటీల్లో ఏర్పాటు చేసిన పశువులు గేదె దూడల, దున్నలను తిలకించి,టాస్ వేసి కబాడీ పోటీలు ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ దేశ ప్రగతిలో పాడి పంటలు ప్రముఖ పాత్ర అన్నారు. దేశ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి లో పాడి పరిశ్రమది ప్రముఖ స్తానం ఉందన్నారు. సంక్రాంతి పండుగ అంటేనే రైతుల పండుగ అన్నారు. రైతు అరుగాళ్ళు కష్టపడి పండించిన పంట ఇంటికి వచ్చిన రోజు కుటుంబం మొత్తం భార్య పిల్లలతో సంతోషంగా చేసుకొనే ఏకైక పండుగ సంక్రాంతి అని అభివర్ణించారు. ఉద్యోగ ఉపాధి నిమిత్తం పిల్లలు సుదీర ప్రాంతాల్లో దేశ విదేశాల్లో ఉండే వారంతా తమ సొంత గ్రామాలకు వచ్చి కుటుంబంతో సంతోషంగా గడుపుకునే ఏకైక తెలుగు పండుగ సంక్రాంతి అన్నారు.రైతుల ప్రగతికి ఆర్థికాభివృద్ధి కి కృష్ణ మిల్క్ డైరీ వారు సుమారు. రూ.2లక్షల రుణాలు అందిస్తున్నారని రైతుల అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.గతంలో పేడ,పెంట కృత్రిమ ఎరువుగా వేసేవారని తద్వారా పంట తక్కువ వచ్చిన రోగాలు బారీన పడే వారము కాదన్నారు. ప్రస్తుత కాలంలో ఎరువుల వాడకం అధికంగా ఉన్నందున ప్రజలకు రోగాలు కూడా అధికమయ్యాయన్నారు.ఎరువుల వాడకం సాధ్యమైన మేరకు తగ్గించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో పశువుల సెల్టర్లు ఏర్పాటు చేసి పశువుల పెంపకంను ప్రోత్సహిస్తుందని రైతులు అంతా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.రైతులకు పశుపెంపకం,పాడి పంటలకు అనేక పథకాల ద్వారా ఆర్థిక రుణాలు అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.నియోజకవర్గ ములోని ప్రజలంతా సంక్రాంతి సంబరాలు కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుకోవాలని అన్నారు. అనంతరం వివిధ గేదలు,దూడల, పాల పోటీలో విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. సంక్రాంతి పోటీలకు ప్రోత్సాహ బహుమతిగా మంత్రివర్యులు రూ.10 వేలు, ఏలూరు పార్లమెంటు సభ్యులు పి, మహేష్ కుమార్ రూ.10వేలు చొప్పున కమీటీ సభ్యులకు అందజేసారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పశుసంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. పోటీలు జనవరి సంక్రాంతికి 9,10,11.వ తేదీలలో కనీ వినీ ఎరుగని బ్రహ్మాండమైన సంక్రాంతి సంబరాలు మీర్జాపురం గ్రామంలో ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి,పోటీలో పాల్గొన్న విజేతలకు మెగా నగదు బహుమతులు ప్రకటించారన్నారు ఈ పోటీలు నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో 9,10,11వ తేదీల్లో ఉదయం:9 గంటల నుండి (వారధి) సంక్రాంతి సంబరాలు జరుగును. పోటీల్లో కబాడీ, ముగ్గులు, పాలు,పశువుల అందాల పోటీలు,తదితర విభాగాలు నిర్వహిస్తారన్నారు.

# పేకాట కోడి పందాలు ఆడే వారిపై కఠిన చర్యలు-బంటుమిల్లి ఎస్ఐ గణేష్ కుమార్



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** మండలంలో ఎక్కడైనా పేకాట కోడిపందాలు గుండాట తదితర జూదక్రీడలు ఆడే వారిపైన అలాగే నిర్వాహకుల పైన కూడా కఠిన చర్యలు తీసుకుంటామని బంటుమిల్లి ఎస్ఐ ఏ గణేష్ కుమార్ హెచ్చరించారు. శనివారం బంటుమిల్లి మండలం పెందూరు గ్రామంలో పేకాట కోడి పందాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై గణేష్ కుమార్ సంక్రాంతి పండుగ పురస్కరించుకుని గ్రామాల్లో కోడిపందాలు పేకాట గుండాటలు జోధా క్రీడలు నిర్వహించడానికి వీలులేదని అలాంటి క్రీడలు నిర్వహించిన పాల్గొన్న కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా కేసులు కూడా నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు

# మొదలైన సంక్రాంతి కార్ల సందడి

## కీసర టోల్ ప్లాజా వద్ద బారులు తీరిన వాహనాలు

**కంచికచర్ల,కలంకౌంటర్ :** సంక్రాతి సెలవులు ఇవ్వటంతో హైదరాబాద్‌తో పాటు తెలంగాణ లో స్థిరపడిన ఆంధ్ర వాసులు సొంతూళ్ళకు బయలుదేరారు. దీంతో శనివారం తెల్లవారుజాము నుండి హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వచ్చే రహదారి పై వాహనాలు చీమలదండులా ఒకదాని వెనుక మరొకటి బారులు తీరాయి.గంటకు 200 నుండి 300 వరకు కార్లు ఈ రోడ్డు పై ప్రయాణించాయి. దీంతో హైదరాబాద్ శివారు నుండి విజయవాడ వరకు జాతీయ రహదారి వాహనాలతో కిక్కిరిసింది. అటు తెలంగాణాలోని టోల్ గేట్లు, ఆంధ్ర లోని జగ్గయ్యపేట సమీపంలో గట్టు భీమవరం, కంచికచర్ల మండలం కీసర టోల్ గేట్ల వద్ద వాహనాలు రద్దీ ఏర్పడింది. వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు పోలీస్, నేషనల్ హైవే సబ్బంది టోల్ ప్లాజాల వద్ద బూత్ లను పెంచారు. వాహనాలు ఆగకుండా చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా పశ్చిమ డీసీపీ లక్ష్మ నారాయణ సిబ్బంది ని ఆదేశించారు. ఆదివారం నుండి విజయవాడ వైపు వచ్చే వాహనాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మంత్రి సవిత




**సత్యసాయి జిల్లా,కలంకౌంటర్ :** పెనుకొండ నియోజకవర్గ రొద్దం మండల కేంద్రం నుంచి హిందూపురం వైపు బయలుదేరిన ఆర్టీసీ బస్సులో మంత్రి సవిత ప్రయాణించారు. 'ఈ శక్తి' పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణ సౌలభ్యంపై మహిళా ప్రయాణికులతో మాట్లాడి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మహిళా ప్రయాణికులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ట్రెజరర్ పూసర్ల రాజా ను ఘనంగా సన్మానించిన అనకాపల్లి వాసవి క్లబ్



**అనకాపల్లి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర ట్రెజరర్ గా ఎన్నికైన అనకాపల్లి వాస్తవ్యులు పూసర్ల రాజాను స్థానిక వాసవి క్లబ్ ఘనంగా సన్మానించింది. శుక్రవారం స్థానిక వై ఎమ్ వి ఏ హాల్లో జరిగిన వాసవి క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం లో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం ట్రెజరర్ గా బాధ్యతలు తీసుకున్న పూసర్ల రాజాను నూతన కమిటీ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో గవర్నర్, మాజీ గవర్నర్, వాసవి క్లబ్ స్టేట్ లీడర్స్, వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ మరియు పాలకవర్గం,వాసవి క్లబ్ సభ్యులు తాటికొండ జీవన్ అన్నం రాజశేఖర భక్తుల సతీష్ కొత్త గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి సీనియర్ నాయకులు పాలడుగు బాబూరావు మృతి



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెడన నియోజవర్గం ఎస్సీ సెల్ నాయకులు మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ పాలడుగు సువర్ణ బాబురావు 58 శనివారం ఉదయం గుండెపోటుతో మరణించారు. బంటుమిల్లి మండలం మలపరాజు గూడెం గ్రామానికి చెందిన పాలడుగు సువర్ణ బాబురావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా సీనియర్ నాయకుడిగా చురుకైన పాత్ర పోషించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గవర్నమెంట్ టైంలో బాబురావు అన్ని వర్గాల వారిని కలుపుకుని పోతూ అందరికీ తలలో నాలుకల ఉండేవారు. బాబురావు మరణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అలాగే ఎస్సీ వర్గాలకు తీరని లోటు. ఆదివారం బాబురావు దేహానికి క్రైస్తవ సంప్రదాయంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# సాయి సిద్దార్థ లో సంక్రాంతి సంబరాలు



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి సాయి సిద్ధార్ధ జూనియర్ కాలేజీ ఆవరణలో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి మంటలు ముగ్గుల పోటీలు తదితర కార్యక్రమాలు ఉత్సాహంగా ఉల్లాసంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాలు ఉద్దేశించి కాలేజీ డైరెక్టర్ పి శ్రీనివాసరావు కళాశాల ప్రిన్సిపాల్ రాయపరెడ్డి సుధా విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ మనం జరుపుకుంటున్న పండుగ లు మన జీవన శైలిలో ఒక భాగమని అన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే పండుగలలో ప్రధానమైనది మూడు రోజులపాటు జరుపుకుని సంక్రాంతి పండుగ అని వారు పేర్కొన్నారు.

# జనసేన పార్టీ శ్రేణులతో అభిమానులతో బండి రామకృష్ణ ఆత్మీయ సమావేశం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 30వ డివిజన్ కాలేఖాన్ పేట జనసేన నాయకులు కరింశెట్టి త్రినాథ్ నివాస గృహ ప్రాంగణంలో డివిజన్ ఇంచార్జ్ ఏరువ హేమశ్రీ, కూనపరెడ్డిసురేష్,ఆధ్వర్యంలో జనసైనికుల ఆత్మీయ తేనేటి విందు సమావేశం నిర్వహించారు. మచిలీపట్నంజనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని జనసేన పార్టీకి సహకారం అందించి సేవా కార్యక్రమాలకు చేయూతనిచ్చిన పలువురు జనసేన పార్టీ అభిమానులను పార్టీ కండువాలను కప్పి జనసేన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు క్రియాశీలకంగా జనసేన పార్టీ సభ్యత్వం స్వీకరించి జనసేన పార్టీ అభివృద్ధికి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలన పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన పార్టీలో వచ్చేవారిని స్వాగతిస్తామని తెలిపారులి.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులి అన్ని వర్గాలకు ప్రభుత్వ పథకాలు అందెల ప్రణాళికలు రూపొందించిలిఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్ ప్రతి నెల ఒకటో తేదీనఅందించడం,మహిళలకొరకు ఉచిత బస్సు, ప్రయాణంలితల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ అందించడంలిసంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అనేక సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థ ను పవన్ కళ్యాణ్ బలోపేతం చేస్తూ గ్రామాలన్నీ మౌలిక వసతులతో తీర్చిదిద్దుతున్నారని భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో ముందుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడుగడ్డం రాజు,క్లస్టర్ ఇంచార్జ్ కొండా మేస్త్రి, డివిజన్ ఇన్చార్జిలు ఉడుముల బుజ్జి,గుణ్ణంవాసు, ఏరువశ్రీనివాస్, రాఘవేంద్ర,బి రంసుదర్శన్,వడ్డి చిరంజీవి చలమల శెట్టిరమేష్, చింతలవంశి, హనుమకొండసాయి, కొండవీటి ప్రభాకర్ పలువురు జనసేన పార్టీ అభిమానులు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనానికి ఆహ్వానం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా సంఘ శతాబ్ది ఉత్సవాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నవి .ఈ సందర్భంగా లక్ష హిందూ సమ్మేళనాలు దేశవ్యాప్తంగా జరుగుతున్న సందర్భంగా మచిలీపట్నం సర్కిల్ పేటసరస్వతి యుపి పాఠశాల దగ్గర ఆదివారం హిందూ సమ్మేళనం సాయంత్రం 5 గంటలకు జరుగును .పెద్ద ఎత్తున జరుగుతున్న హిందూ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా పూజ శ్రీశ్రీశ్రీ శివ స్వామి , ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచారక్ వస్తున్న సందర్భంగా హిందూ బంధువులు అందరూ కుటుంబ సమేతంగా వచ్చి హిందూ సంఘటన శక్తిని చాటాలని సర్కిల్ పేట ఆహ్వాన కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు.

# అధిక చార్జీలు వసూలు చేస్తే యాజమాన్యాలపై చర్యలు - ఆర్టీవో టీవీఎన్ లక్ష్మి



**కందుకూరు, కలంకౌంటర్ :** ప్రభుత్వం నిర్దేశించిన చార్జీల కన్నా అధిక చార్జీలు వసూలు చేస్తే ప్రైవేటు బస్సు యాజమాన్యాలపై చర్యలు తప్పవని కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీఎన్ లక్ష్మి హెచ్చరించారు.సంక్రాంతి పండుగ జరుపుకునేందుకు దూర ప్రాంతాల నుంచి సొంత ఊర్లకు ప్రజలు వస్తారు కాబట్టి దానిని ఆసరాగా చేసుకుని ప్రైవేటు యాజమాన్యం అధిక ధరలు వసూలు చేస్తే రవాణా కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా చర్యలు తీసుకుంటామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా శనివారం అన్ని జిల్లాల రవాణా శాఖ అధికారులు ఆయా జిల్లాలో ఉన్న ప్రైవేట్ బస్సు యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారని కందుకూరు ఆర్టీవో టీవీఎన్ లక్ష్మి తెలిపారు. ఆర్టీసీ నిర్దేశించిన ధరల కంటే 50% మాత్రమే గరిష్ట ధర గా నిర్ణయించి, అంత కంటే ఎక్కువ ధరలకు టికెట్స్ అమ్మే ప్రైవేట్ బస్సు యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఆర్ టి జి ఎస్ ద్వారా జిల్లాలో గల రవాణా అధికారులు అభి బస్, రెడ్ బస్ వంటి యాప్ ల ద్వారా బస్ ధరలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అధిక ధరలు వసూలు చేసే బస్ యజమానులపై కేసులు పెడతామని తెలియజేశారు. ప్రతీ ప్రైవేట్ బస్సు లోనూ రవాణా శాఖ హెల్ప్ లైన్ నెంబర్ 92816 07001 ను డిస్ప్లే చేయాలని బస్ యజమానులను ఆదేశించారు. నేటి నుండి నుండి జనవరి 18 వరకు అన్ని జిల్లాలో గల రవాణా అధికారులు ప్రైవేట్ బస్సుల పై ఎన్ఫోర్స్మెంట్ చేస్తారని రవాణా కమిషనర్ చెప్పడం జరిగిందని కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి శ్రీమతి టీవీ నాగలక్ష్మి తెలియచేశారు.

# పేదలకు సంక్రాంతి వస్త్రాలు పంపిణీ





**కందుకూరు,కలంకౌంటర్ :** శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యుల సహకారంతో కందుకూరులో ఉండే కొంతమంది వృద్ధులకు చీరలు,పంచెలు, కొంతమంది పేద పిల్లలకు నూతన వస్త్రములు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ద్వారా పేదలకు నిరంతరం ఎన్నో రకాల సేవలను చేయడం సామాన్యమైన విషయం కాదని చాలా మంచి కార్యక్రమములు చేస్తున్నారని సంక్రాంతి పర్వదినం సందర్భంగా పేదలు నూతన వస్త్రములు ధరించాలని ముందస్తుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు అధ్యక్షులు సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు ,)ఈ.సి.మెంబర్. కోట వెంకటేశ్వర్లు, మోదడుగు శ్రీనివాసరావు, గుర్రం రోహిత్ పాల్గొన్నారు.






# నెలలో ఒక రోజు గ్రామాల్లో , గిరిజన ప్రాంతాల్లో సేవలందించండి

● పేద ప్రజలకు చికిత్స అందించి... సమాజానికి అండగా నిలవండి ● వైద్యులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి ● కాకినాడలోని రంగరాయ మెడికల్ కళాశాల నూతన భవనాలకు శంకుస్థాపన చేసి ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్










**కాకినాడ,కలంకౌంటర్ :** వైద్యో నారాయణో హరి అంటారు... అంటే వైద్యులు దేవుళ్లతో సమానమని అర్థం. తల్లిదండ్రులు జన్మనిస్తే డాక్టర్లు మనకి పునర్జన్మనిస్తారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వైద్యులుగా మీరు ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, కనీసం నెలలో ఒక రోజైనా గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు, అవగాహన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. శనివారం కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజ్ లో పూర్వ విద్యార్థుల సంఘం (రాంకాసా) చేపట్టిన నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "కాలం మారుతున్నా రంగరాయ మెడికల్ కళాశాల తన మూలలను ఎప్పుడూ వదల్లేదు. వైద్య విద్యతోపాటు మానవత్వం, సేవాభావం నేర్పే సంప్రదాయం కొనసాగిస్తోంది. ప్రతిరోజూ వేలాది మంది పేద రోగులకు చికిత్స అందిస్తోంది. ఈ క్యాంపస్ నుంచి బయటకు వెళ్లే ప్రతి విద్యార్థి మంచి డాక్టర్‌గా మాత్రమే కాదు, మంచి మనిషిగా సమాజంలో నిలిచేలా కృషి చేస్తోంది.

**ఎంతో మంది పెద్దల కృషికి నిదర్శనం ఈ వైద్య కళాశాల..** రంగరాయ మెడికల్ కళాశాల కాకినాడకు గర్వకారణం. 1958లో ప్రారంభమైన ఈ కళాశాల రాష్ట్రంలోనే ప్రముఖ ప్రభుత్వ వైద్య కళాశాలగా నిలిచింది. డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌కు అనుబంధంగా పని చేస్తూ ప్రతి సంవత్సరం వందలాది మంది వైద్యులను దేశానికి అందిస్తోంది. ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు కాకినాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇస్తోంది. ఈ కళాశాల వెనుక ఎంతోమంది పెద్దల కృషి ఉంది. డా. ఎం.వి. కృష్ణారావు , కల్నల్ డా. డి.ఎస్. రాజు కలసి చేసిన ప్రయత్నాల వల్లే ఈ కళాశాల రూపుదిద్దుకుంది. అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి గారి చేతుల మీదుగా 100మంది విద్యార్థులతో ఈ కళాశాల ప్రారంభం అయింది. అప్పటి నుంచి నేటి వరకు ఈ కళాశాల పేద కుటుంబాల పిల్లలకు వైద్య విద్య అందిస్తూ ఎందరో జీవితాల్లో వెలుగులు నింపింది.

**కళాశాల పునాదుల్లోనే సేవాగుణం ఉంది ..** ఎందరో మహానుభావుల దాతృత్వం, ప్రభుత్వ సహకారంతో ఈ కళాశాల ఏర్పాటు అయ్యింది. భావి తరాలకు ప్రతిభావంతులైన వైద్యులను అందించాలనే సహృదయంతో దాతలు కళాశాలకు పునాదులు వేశారు. రంగరాయ మెడికల్ కాలేజ్ పునాదుల్లోనే దాతృత్వం దాగి ఉంది. అందుకే ఇక్కడ చదువుకున్న వైద్యుల్లో సేవా గుణం కనిపిస్తుంది. ఇక్కడి చదువుకున్న పూర్వ విద్యార్థులు రామ్ కోసా (రంగరాయ మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం) పేరుతో సంఘంగా ఏర్పడి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. కాలేజ్ లో చదువుకొని వెళ్లిపోవడం కాదు... కాలేజ్ కు ఏదైనా చేయాలని దృఢ నిశ్చయంతో రూ.10.11 కోట్ల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించడానికి ముందుకు రావడం అభినందనీయం. ప్రతి కళాశాల పూర్వ విద్యార్థులు ఇలా ఆలోచిస్తే ఏ కళాశాల ప్రైవేటు పరం కాదు. కొత్తగా నిర్మించబోయే ఈ భవనంలో బయోకెమిస్ట్రీ విభాగం, పరిపాలనా కార్యాలయాలు, లెక్చర్ హాళ్లు, నర్సింగ్ ల్యాబ్స్ వంటి ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. తమకు చదువు చెప్పిన కళాశాల కోసం ఇంత పెద్ద కార్యక్రమాన్ని ముందుకు తీసుకొచ్చిన రామ్ కోసా సభ్యులందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు. మీ కృషి రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ప్రభుత్వం, కళాశాల, పూర్వ విద్యార్థులు కలిసి పనిచేస్తే రంగరాయ మెడికల్ కళాశాల మరింత ముందుకు వెళ్లడం ఖాయం.

**యువత భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నాం..** ఎప్పుడూ యువత భవిష్యత్తు గురించే ఆలోచిస్తున్నాము. యువతలో విశాల దృక్పథం రావాలి. కుల, మత, ప్రాంత బేధాల ఆలోచనలు వద్దు. రంగరాయ వైద్య కళాశాల కావచ్చు, భీమవరం డి ఎన్ ఆర్ కాలేజీ కావచ్చు, అనేక విద్యా, వైద్య సంస్థలకు దాతలు పెద్ద మనసుతో దానాలు చేశారు. అవి అందరికీ ఉపయోగపడాలి అనే సదుద్దేశంతో చేశారు. విశాలంగా ఆలోచించాలి. కొందరు ఇరుకు మనస్తత్వంతో వ్యవహరిస్తున్నారు. అలా ఉండవద్దు.

**గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సేవలందించండి..** మన దేశంలో సేవలందిస్తున్న వైద్యులకు నాది చిన్న విన్నపం. గ్రామీణ, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో స్పెషలిస్ట్ వైద్యుల కొరత ఉంది. వైద్యులుగా మీరు ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, కనీసం నెలలో ఒక రోజైనా గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు, అవగాహన శిబిరాలు నిర్వహించాలని కోరుతున్నాను. ఇటీవల అరకు ప్రాంతంలో పర్యటించినప్పుడు అక్కడి మహిళలు సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్నారని నా దృష్టికి వచ్చింది. నా వంతుగా, దాతల సహకారంతో అరకులో బ్లడ్ బ్యాంక్ భవనం నిర్మిస్తున్నాను. మీలో ఉన్న అంకాలజిస్టులు, గైనకాలజిస్టులు, పీడియాట్రిషియన్లు, జనరల్ సర్జన్లు, కార్డియాలజిస్టులు.. ఇలా ఎందరో వైద్య నిపుణులు ఉన్నారు. గ్రామీణులకు సేవలు అందించాలని కోరుతున్నాను. మీరు అందించే ఈ సేవలకు మా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసాగా ఉంటారు" అన్నారు.

**మొబైల్ డెంటల్ స్క్రీనింగ్ వాహనాలను ప్రారంభించిన పవన్ కళ్యాణ్..** నూతన భవనాల శంకుస్థాపన నిమిత్తం రంగరాయ మెడికల్ కళాశాలకు చేరుకున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు జీఎస్ ఎల్ మెడికల్ కళాశాల, నియో సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ డెంటల్ స్క్రీనింగ్ వాహనాలను ప్రారంభించి పరిశీలించారు. వాహనంలో ఉండే అధునాతన సాంకేతికతను అడిగి తెలుసుకున్నారు. ఈ వాహనాలు కాకినాడ జిల్లా పిఠాపురం నియోకవర్గ పరిధిలోని ప్రజలకు ఉచితంగా చికిత్స అందిస్తాయి. వాహనంలో ఉండే అధునాతన డిజిటల్ స్కానర్ లు దంతాల చిత్రాలు, 3డి స్కాన్ లు తీసి సమస్యలను త్వరగా గుర్తించడానికి సహాయపడతాయి. మొబైల్ డెంటల్ స్క్రీనింగ్ వాహనాల ప్రారంభం అనంతరం రోగులకు, చిన్నారులకు డెంటల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, శాసనసభ్యులు పంతం నానాజీ, వనమాడి వెంకటేశ్వరరావు, కామినేని శ్రీనివాస్, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్, ఎస్పీ బిందు మాధవ్, డాక్టర్ గన్ని భాస్కరరావు , రామ్ కోసా అధ్యక్షులు డాక్టర్ ఎంవీవీ ఆనంద్, డాక్టర్ అనూష, రంగారాయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణువర్ధన్, కాకినాడ జీజీహెచ్ సూపరెండెంట్ డాక్టర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# చూడముచ్చటగా మూడో రోజు ఆవకాయ్..

● సంప్రదాయ కళల సోయగంతో అలరిస్తున్న ఉత్సవాలు ● వినోదంలో విజ్ఞానాన్ని రంగరించి అందించిన కార్యక్రమాలు ● కళాకారులకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అభినందనలు





**విజయవాడ, కలంకౌంటర్ :** సినిమా, సంస్కృతి, సాహిత్యాల సమ్మేళనంగా కొనసాగుతున్న ఆవకాయ్.. అమరావతోత్సవాల్లో భాగంగా మూడో రోజు శనివారం ఉదయం నుంచి భవానీ ద్వీపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ కళలకు వేదికగా నిలిచిన ఈ వేడుకలు సందర్శకులకు కళా రుచితో పాటు జ్ఞానాన్నీ పంచాయి. కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కూడా పాల్గొని.. కళాకారులను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన 'కథా కాలక్షేపం – స్టోరీ అవర్' కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా తెలుగు కథ చెప్పే కళ, భావవ్యక్తీకరణ, శ్రవణానందంతో పాటు ఆలోచనలకు పదును పెట్టే విధానం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. కథ చెప్పడం అనేది కేవలం వినోదం మాత్రమే కాకుండా, తరతరాలకు సంస్కృతి, విలువలు, జీవనతత్వాన్ని అందించే శక్తివంతమైన మాధ్యమమని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది. బాలల నుంచి పెద్దల వరకు అందరికీ ఆసక్తికరంగా రూపొందించిన కథనాలు విజ్ఞానాన్ని అందించాయి. అదేవిధంగా మార్షల్ ఆర్ట్స్ శిక్షణ కార్యక్రమాలు, నగాడా శిక్షణ శిబిరం నిరంతర ఉత్సాహంతో సాగి ప్రేక్షకుల్లో అపూర్వమైన ఉల్లాసాన్ని నింపాయి. భారతీయ సంప్రదాయ వాయిద్యాలలో నగాడాకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఉత్సవాలు, జాతరలు వంటి కార్యక్రమాల్లో నగాడా వాయిద్యం శుభారంభానికి, శౌర్యానికి ప్రతీకగా వినిపిస్తుంది. గట్టిగా, గంభీరంగా మార్మోగే దీని ధ్వని ప్రజల్లో ఉత్సాహాన్ని, ఐక్యతను పెంపొందిస్తుంది. నగాడా వాయిద్యం, నైపుణ్యంతో కూడిన తాళబద్ధమైన లయతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తరతరాలుగా కొనసాగుతున్న ఈ వాయిద్య సంప్రదాయం భారతీయ సాంస్కృతిక వారసత్వ సంపదలో ఓ భాగం. ఉత్సవాల్లో భాగంగా పపెట్ మేకింగ్ చిన్నారులకు వినోదపు విందును అందించింది. ఈ బొమ్మల చరిత్ర, ప్రాధాన్యత, ముడి పదార్థాల ఎంపిక, డిజైన్ తయారీ, రంగుల వినియోగం, కదలికల అమరిక వంటి అంశాలపై నిపుణులచే సమగ్ర శిక్షణ అందించారు. సంప్రదాయ కళారూపమైన బొమ్మల కళను పరిరక్షిస్తూ, భవిష్యత్ తరాలకు పరిచయం చేయడమే ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కళాత్మక కార్యక్రమాలు మన చారిత్రక వారసత్వ సంపద ఔన్నత్యాన్ని చాటిచెప్పడమే కాకుండా, సంప్రదాయ కళల పరిరక్షణలో యువత భాగస్వామ్యాన్ని చాటిచెప్పాయి. సంస్కృతి, సాహిత్యం, కళల సమన్వయంతో సాగుతున్న ఆవకాయ్ ఉత్సవాలు పర్యాటకులకు, నగర ప్రజలకు సరికొత్త అనుభవాన్ని అందించాయి.





శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో వెంకటేశ్వర స్వామి కి పుష్ప యాగం నిర్వహించిన దృశ్యం

-మచిలీపట్నం,కలంకౌంటర్ :










# ఆహ్వానం..





**కర్నూలు,కలంకౌంటర్ :** ఫిబ్రవరి 1న జరిగే ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ప్రమాణస్వీకారం కార్యక్రమం ఆహ్వాన పత్రికనుమాజీ మంత్రి టి జీ వెంకటేష్ కి అందచేసి ఆహ్వానించిన ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కోనా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గొంట్ల రామ్మోహనరావు, అదనపు కోశాధికారి చక్కా సూర్యప్రకాష్ ( నాని),కార్యవర్గ సభ్యులు.





Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com